నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, గురువారం 23 జనవరి 2025 | MAHABUBNAGAR NARAYANPET

మహబూబ్‌నగర్ జిల్లా చిన్నదర్‌పల్లిలో రేషన్‌కార్డులకు దరఖాస్తులు ఇచ్చేందుకు గుమిగూడిన గ్రామస్తులు

ఉద్యోగికి ఇందిరమ్మ ఇల్లు

గద్వాలటౌన్, జనవరి 22 : మున్సిపా లిటీలోని 12వ వార్డులో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు అస హనం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు దరఖాస్తులు ఇవ్వాలంటూ నాయకులను నిలదీశారు. మరికొన్ని వార్డుల్లో ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు ఇందిరమ్మ జాబితాలో ఉండడంతో పేదలను పక్కనపెట్టి అనర్హులకు అందలం ఎక్కిం చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, కాంగ్రెస్ కార్యకర్తలై ఉంటే ఎవరికైనా ఇస్తారా? అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. అర్హులకు ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. మా ప్రమేయం లేకుం డానే జాబితాలో పేర్లు వచ్చాయని కౌన్సిలర్లు అహసనం వ్యక్తం చేశారు.



నాకు సెంటు భూమి లేదు

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హత కాలేదని చెప్పడంతో గద్వాల మండలం చెనుగోనిపల్లికి చెందిన జయమ్మ తన బాధను వెల్లగక్కింది. 'నాకు సెంటు భూమి కూడా లేదు కూలి పనిచేసు కొని జీవనం సాగిస్తున్నాను.. నా భర్త ఏ పనిచేయక పోవడంతో జీవనాధారం భారం నాపై పడింది. నేను గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభైన నాడు వెళ్లాను.. మిగితా సమయంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్నా.. ఇప్పుడు ఆత్మీయ భరోసాకు దరఖాస్తు చేసుకుందామంటే ఉపాధి హామీ పని దినాలు తక్కువగా ఉన్నాయి' అని వాపో యింది.



నర్వ మండలం కల్వాలలో అధికారుల ను నిలదీస్తున్న ప్రజలు



ధన్వాడ మండలం రామకిష్టయ్యపల్లిలో అధికారులను నిలదీస్తున్న నేతలు

జడ్చర్ల మండలం మాచారంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హుల పేర్లు వచ్చాయని ప్రశ్నిస్తున్న నాయకులు

కొత్తకోటలో కాంగ్రెస్ నాయకులకు, ప్రతిపక్ష నాయకుల మధ్య వాగ్వాదం

నిరసనలు.. నిలదీతలు..

⇨ అయిజ గ్రామ సభలో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది ప్రజాపాలనలో 600 దరఖాస్తులను స్వీకరించి, కేవలం 535 ఫారాలను ఆన్‌లైన్ చేసి, మిగితావి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని నిలదీశారు.

⇨ మూసాపేట మండల కేంద్రంతోపాటు పోల్కంపల్లి, కొమిరెడ్డిపల్లి, తుంకినీపూర్ వాసులు అధికారులను నిలదీశారు. రేషన్ కార్డు, రైతు భరోసా, భూమి లేని కూలీలకు రూ.12 వేలు అందించే అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని ఆగ్రహం

⇨ అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామ సభలో ప్రజలు తిరగబడ్డారు. స్థానికులతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు. భూమి లేని కూలీలకు రూ.12 వేలు అందించే జాబితాలో అర్హుల పేర్లు లేవని ఆగ్రహంతో ఊగిపోయారు. మీకు ఓటేసినందుకు మా చెప్పుతో మేమే కొట్టుకోవాలన్నారు.

⇨ గద్వాల జిల్లా చెనుగోనిపల్లి సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని ఉపాధి కూలీలు అధికారులను నిలదీశారు.

⇨ మల్దకల్ మండలం మల్లెందొడ్డి వాసులు ప్రభుత్వ పథకాలపై అధికారులను నిలదీశారు. గ్రామ కమిటీకి సమాచారం ఇవ్వకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని కాంగ్రెస్‌కు చెందిన మరోవర్గం ప్రశ్నించింది.

⇨ జడ్చర్ల మున్సిపాలిటీతోపాటు చాలా చోట్ల పథకాల జాబితాల్లో అర్హుల పేర్లు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు తామకు అన్ని అర్హతలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అనర్హులకు లబ్ధి చేకూర్చే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

⇨ నవాబ్‌పేట మండలం కారూరు గ్రామ సభలో లబ్ధిదారుల జాబితా చదువుతుండగానే స్థానికులు ఆక్షేపించారు. తాము వివిధ పథకాలకు దరఖాస్తులు చేసుకున్నా పేర్లు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేశవరావుపల్లిలో వృద్ధుడు హన్మయ్య మాట్లాడుతూ ఎన్నిసార్లు దరఖాస్తులు తీసుకుంటారని అసహనం వ్యక్తం చేశారు.

⇨ మిడ్జిల్ మండలం వాడ్యాలలో రూ.2 లక్షల రుణమాఫీ ఇంతవరకు కాలేదని అధికారులను పలువురు రైతులు నిలదీశారు.

⇨ ఊర్కొండ మండలం మాధారం గ్రామసభ గందరగోళంగా సాగింది. పథకాలపై అధికారులను రైతులు నిలదీశారు. దీంతో కాసేపు ఉద్రిక్తతంగా మారింది. రేషన్ కార్డు జాబితాలో ఆధికార పార్టీకి చెందిన నాయకులకే ప్రాధాన్యత ఇచ్చారని మహిళలు ఆరోపించారు. దీంతో ఆధికారులు వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

⇨ కొల్లాపూర్ మండలం ఎన్మన్‌బెట్లలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని అధికారులను, అధికార పార్టీ నాయకులను నిలదీశారు. కుడికిళ్లలో ఉద్రిక్తత చోటు చేసుకున్నది.

⇨ మహబూబ్‌నగర్ రూరల్ మండలం ఓబులాయపల్లిలో ఆరు గ్యారెంటీలపై ప్రజలు నిలదీశారు. దీంతో అధికారులు నోరెళ్ల బెట్టారు. గ్రామ కాంగ్రెస్ నాయకులకు, ప్రజల మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా.. అధికారుల జోక్యంతో సద్దుమణిగింది.

⇨ మహ్మదాబాద్ మండలం గాధిర్యాల్‌లో ప్రభుత్వ పథకాలపై అధికారులను ప్రశ్నిస్తుంటే కాంగ్రెస్ నాయకులు సమధానాలు చెప్పకుండా అడ్డుకోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

⇨ నర్వ మండలం కల్వాలలో ఇందిరమ్మ ఇండ్లకు 650 దరఖాస్తు చేసుకోగా.. కేవలం 170 మంది లబ్ధిదారుల పేర్లు మాత్రమే ఉండడంతో గ్రామసభ రసాభాసగా సాగింది. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేయడంతో పోలీస్ పహారా మధ్య నిర్వహించారు.

⇨ మాగనూరులో గ్రామసభ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేసిన 13 మందిలో ఏ ఒక్కరూ అర్హులు కారని స్థానికులు మండిపడ్డారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు. అలాగే ఉజ్జెల్లిలో 488 మంది ఇండ్లకు అర్హులను గుర్తిస్తే అధికారులు మాత్రం గ్రామసభలో 273 మందిని చూపించడం ఏమిటని నిలదీశారు. మిగతా వారు ఏమైనట్లు అని అధికార పార్టీ నాయకులే ప్రశ్నించారు.

⇨ తాడూరు మండలం అంతారం గ్రామ సభను రద్దు చేయాలని తీర్మాణం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలకు అర్హులను ఎంపిక చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాసీల్దార్ నచ్చజెప్పే యత్నం చేసినా వినలేదు.

⇨ ధన్వాడ మండలం రామకిష్టయ్యపల్లిలో స్థానికులు అధికారులను నిలదీశారు. కార్యదర్శి ఎవరికీ తెలియకుండా ఇష్టానుసారం జాబితాను రూపొందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అనర్హులకు పెద్దపీట వేశారని మండిపడ్డారు.

⇨ మద్దూర్ మండలం రేనివట్ల గ్రామసభలో ఉద్రిక్తత నెలకొన్నది. ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు ఇస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 'మద్దూరు మున్సిపాలిటీ వద్దు-గ్రామ పంచాయతీ ముద్దు' అన్న నినాదంతో నిరసన తెలిపారు.

⇨ శ్రీరంగాపురం మండలం వెంకటాపురంలో గ్రామసభలో తీవ్ర గందరగోళం నెలకొన్నది. ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదైనా ఆరు గ్యారెంటీలను అటకెక్కించిందని అధికారులను నిలదీశారు.

⇨ వీపనగండ్ల మండలం వల్లభాపురం, కల్వరాలలో స్థానికులు అధికారులను నిలదీశారు. ప్రజాపాలన పేరుతో ప్రజలను మభ్యపెట్టడం సమసంజం కాదని, అర్హులకే పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.

⇨ కొత్తకోట గ్రామసభలో కాంగ్రెస్, ప్రతిపక్ష నాయకులకు కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకున్నది. ఆరు గ్యారెంటీలపై నిలదీయడంతో రసాభాస కొనసాగింది. కనిమెట్టలో ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలని నిలదీశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కొట్టుకోవడానికి వెళ్లారు.

అయిజ మండలం ఉత్తనూర్‌లో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్‌పై అధికారులను నిలదీస్తున్న ప్రజలు

గరంగరంగా గ్రామసభలు

- పలు చోట్ల గ్రామసభలు గందరగోళ ంగా..
- రెండోరోజూ ఐదు జిల్లాల్లో అదే తంతూ..
- ప్రభుత్వ పథకాలపై ప్రజల నిలదీత
- ఏడాదైనా ఇంకా అందలేదని ఆగ్రహం
- ఉమ్మడి జిల్లాలో జనం ప'రేషాన్'
- దరఖాస్తు దారుల పేర్లు గల్లంతు
- బస్సు ఆపడం లేదని మంత్రి నిలదీత

మహబూబ్‌నగర్, జనవరి 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : రెండోరోజు గ్రామసభలు గందరగోళంగా జరిగాయి. సర్కారు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు దక్కుతాయో లేదోనన్న ఆందోళనలో జనం గ్రామసభల్లో రచ్చరచ్చ చేస్తున్నారు. ఆరు గ్యా రెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాం గ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు ఏడాది తర్వాత ఆత్మీయభరోసా, ఇంది రమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని రెండురోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నది. తొలిరోజు ఆందోళనలతో అట్టుడుకిన గ్రామ సభలు..రెండో రోజూ బుధవారం కూడా అదే స్థాయిలో కొనసాగాయి. కొన్ని చోట్ల అధికారులు సమాధానం ఇవ్వలేక సభలను అర్ధాంతరంగా నిలిపివేసి జారుకున్నారు. కుటుంబాలు పెద్దవి కావడం..పేదలు కనీసం తినడానికి రేషన్ దొరుకుతుందనే ఆత్రుతతో కొత్త కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఇటీవల ఇంటింటి సర్వేలో కూడా భారీ ఎత్తున రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు అందజేశారు. చివరకు జాబితాల్లో తమ పేర్లు గల్లంతు కావడంతో జనం పరేషాన్ అవుతున్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాలో ప్రజలు నిరసనలు వ్యక్తం చేశారు. ఎక్కడా సభలు సజావుగా జరగడం లేదు. మహాలక్ష్మి పథకం కింద ప్రారంభించిన ఉచిత బస్సు పథకం కూడా అభాసుపాలవుతున్నది. తమ గ్రామంలో బస్సులు ఆపడం లేదని నారాయణపేట జిల్లాకు వచ్చిన ఇన్‌చార్జి మంత్రిని నిలదీశారు. నర్వ మండలం కల్వాల గ్రామంలో గ్యారెంటీ స్కీముల్లో తమపేర్లు లేవని ఆందోళనకు దిగారు. ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటన మొత్తం పోలీసుల పహారా మధ్య కొనసాగింది. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో ప్రజలు నిలదీయడంతో అధికారులు సమాధానాలు చెప్పలేక వెనుదిరిగారు. మాగనూరులో ఆత్మీయ భరోసా జాబితాలో తప్పులున్నాయంటూ అధికారులపై ఎగబడ్డారు. గద్వాల మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో ఏకంగా ఓ ప్రభుత్వ ఉద్యోగి పేరు రావడంతో జనం అవాక్కయ్యారు. అయిజ మండలం ఉత్తనూరు గ్రామంలో ఇచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయకపోవడంతో అధికారులను నిలదీశారు.

'రేషన్' జాబితాపై ఆగ్రహం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రామసభల్లో రేషన్ కార్డుల జాబితాలు తప్పుల తడకలు కావడంతో జనం ఆగ్రహంతో ఊగిపోతున్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలో వచ్చిన తర్వాత రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించడంతో ప్రజలు పెద్ద ఎత్తున రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు అందజేశారు. అంతేకాకుండా దరఖాస్తులను ఆన్‌లైన్ చేసుకున్నారు. అయితే ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తులో రేషన్‌కార్డుల ఊసేలేదు. అయినా జనం పెద్దఎత్తున ఖర్చుపెట్టుకుని సొంతంగా రెవెన్యూ అధికారులకు వందల కొలది దరఖాస్తులు ఇచ్చారు. మండలాల్లో, మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున దరఖాస్తులు రావడంతో అధికారులు వీటిని ఏం చేయాలో తెలియక వాటిని కార్యాలయాల్లో భద్రపర్చారు. తీరా ప్రభుత్వం కొత్త కార్డులు ఇస్తామని..అర్హులైన వారి జాబితా సిద్ధం చేయాలని ఆదేశించడంతో గతంలో ఆన్‌లైన్‌లో చేసిన దరఖాస్తులను కొన్నింటిని జాబితాలో చేర్చినట్లు తెలుస్తోంది. ఆఫ్‌లైన్‌లో ఇచ్చిన వాటిని పరిగణలోకి తీసుకోకపోవడంతో అసలు గొడవకు కారణంగా మారుతున్నది. ఉన్నతాధికారులు, కిందిస్థాయి అధికారులు చెబుతున్న లెక్కలకు పొంతన లేకుండా పోయింది.

లబ్ధిదారుల ఎంపిక జరగడమేలేదు..

ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల్లో మాత్రం ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఉంది. కానీ గ్రామసభలకు ముందే ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లమీద సర్వేలు నిర్వహించారు. ఈజాబితాలు సిద్ధం చేశారు. అయితే కార్డుల జారీ కోసం జాబితా మాత్రం హడావిడిగా తయారు చేయడంతో గందరగోళం నెలకొన్నది. దీంతో చాలా మంది దరఖాస్తులు చేసుకున్నా తమపేర్లు లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. రేషన్ కార్డులు తమకు వస్తాయా? లేదా అని భయం లబ్ధిదారుల్లో నెలకొన్నది. అయితే కాంగ్రెస్ మాత్రం తమ వారికే వస్తాయని ప్రచారం చేసుకుంటున్నది.

అంతా ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే..

ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాల్లో ఎమ్మెల్యేలు చెప్పిన పేర్లే దర్శనమిస్తాయని ఇటీవల నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి చెప్పిన మాటలే నిజమవుతున్నాయి. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు క్యాంప్ ఆఫీసుల నుంచి పంపించిన జాబితాలనే తుదిరూపు ఇస్తున్నారు. ఇన్నాళ్లు చేసుకున్న దరఖాస్తులు అన్నీ బుట్టదాఖలే అనే విమర్శలు వస్తున్నాయి. అంతేకాక ప్రజాపాలనలో భాగంగా ఇచ్చిన సమాచారం..ఆతర్వాత రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి ఇచ్చిన వన్నీ వట్టిదేనని ఆ పార్టీ నేతలే అంటున్నారు. మొత్తంపై అర్హులను ఎంపిక చేయాల్సిన చోట అనర్హులకు అందలం ఎక్కిస్తున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు.

మద్దూరు మండలంలో అధికారులను, కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్న దృశ్యం, ఊర్కొండపేటలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

న్యాక్ ర్యాంకే.. పీయూ లక్ష్యం

- ఉన్నత విద్యకు తలమానికం
- రాష్ట్రంలోనే అతిపెద్ద సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్
- నేటి నుంచి మూడురోజులపాటు పాలమూరు యూనివర్సిటీని పరిశీలించనున్న న్యాక్ బృందం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 22 : అక్షరాస్యతలో వెనుకబడిన జిల్లాలో యూనివర్సిటీ స్థాపించడం పాలమూరు విద్యార్థులకు వరంగా మారింది. 2008-09 జూలై 27న పాల మూరు యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. అనతికాలంలోనే గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్నది. 2018లో పీయూ న్యాక్‌కు వెళ్లగా నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ ఆన్ అటానమస్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ది యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ద్వారా 'బి-గ్రేడ్' లభిం చింది. న్యాక్ గడువు ముగియడంతో మరోసారి న్యాక్‌కు దర ఖాస్తు చేసుకున్నది. ఈ నేప థ్యంలోనే ఈనెల 23, 24, 25 తేదీల్లో వర్సిటీని నాక్ బృందం సందర్శిం చనున్నది.

విశ్వవిద్యాలయం విశిష్టతలు..

పాల మూరు విశ్వ విద్యాలయం ఏర్పడి 16 ఏండ్లు అవుతున్నది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో విశిష్టతలకు నిలయంగా మారింది. అధ్యాపకులు, విద్యార్థులు జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. జాతీయ సేవా పథకం ద్వారా బేర్ ఫుట్‌వాక్ అనే అంశంలో గిన్నిస్ రికార్డు సాధించింది. సాహస శిబిరంలో విశ్వ విద్యాలయం విద్యార్థులకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ వచ్చింది. ప్రశంసా బుక్ ఆఫ్ రికార్డు వారు విశ్వ విద్యాల యానికి 'మహా మహా' అనే బిరు దును ఇచ్చారు. సంఘమిత్ర అనే బిరు దును సైతం సొంతం చేసుకున్నది. రాష్ట్ర ఉత్తమ ఉపా ధ్యా యులుగా, యంగ్ సైంటిస్టులుగా పీయూ అచార్యులు, అధ్యాపకులు ఉత్తమ ప్రశంసలు అందుకున్నారు.

దినదినాభివృద్ధి చెందుతున్న పీయూ

పాల మూరు యూనివర్సిటీ మొత్తం 171ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్నది. మొదట ఐదు విభాగాలతో ప్రారంభమైన ప్రస్తుతం 21విభాగాలకు విస్తరిం చింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పీయూ పరి ధిలో 90డిగ్రీ కళా శాలలు, 18 పీజీ కళా శాలలు, 29 బీఈడీ కళా శాలలు, 3 ఇంటిగ్రేటెడ్ బీఈడీ, 3 ఎంఈడీ, 3 బీ పెడ్, 6 ఎంబీఏ, 1-ఎంసీఏ, 3-ఫార్మసీ, 1-లా కళాశాలలు ఉండగా, 65వేలకు పైగా విద్యార్థులతో కొనసాగడంతో పాటు యూజీ, పీజీ, డిగ్రీ పరీక్షలను యూనివర్సిటీ ద్వారానే చేప డుతున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్‌ను పాల మూరు యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ 2008 లో జిల్లాకు విశ్వ విద్యాల యాన్ని అనుమతి చారు. 2008-09 విద్యా సంవత్సరంలో ఎంబీఏ, ఎంసీఏ, ఎంకామ్, ఎంఏ పొలిటిక్స్, ఎమ్మెల్సీ కోర్సులతో ప్రారం భమైం ది. అనంతరం కొన్ని రోజులకే ఎంఏ ఇంగ్లిష్, ఎం ఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎంఎస్సీ మైక్రో బయాలజీ కోర్సులను ప్రవేశ పెట్టారు. ప్రస్తుతం పీయూలో 19 రకా ల్లో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్ర చరిత్రలో చిరకాలం నిలిచిపోయేలా ఫిజికల్ ఆచార్యుడికి ఉప కులపతిగా అవకాశం కల్పిం చారు. ఇది దేశ చరి త్రలోనే ప్రప్ర థమం. అనంతరం పీయూలో కొత్తగా పరిశో ధన కేంద్రం ఏర్పాటుతో పాటు రాష్ట్రంలోనే అతిపెద్ద సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను రూ.9కోట్లతో ఏర్పాటు చేశారు.

పీయూలో అధునాతన భవనాలు

పీయూ క్యాంప స్‌లో పీజీ కాలేజ్, కాలేజ్ ఆఫ్ ఎడ్యు కేషన్, కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఉన్నాయి. పీయూ పరి ధిలో వనపర్తి, జోగు ళాంబ-గ ద్వాల, కొల్లా పుల్ పీజీ సెంటర్లు ఉన్నాయి. వర్సిటీలో ఆర్ట్స్, సైన్స్ కళాశాల భవనం, కామర్స్ మేనేజ్‌మెంట్ భవనం, అడ్మినిస్ట్రేషన్ భవనం, లైబ్రరీ, ఆడిటోరియం, ఆకాడమిక్ బ్లాక్, పాలమూరు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ భవనాలు, యూనివర్సిటీ పీజీ కళా శాల హాస్టల్, సైన్స్ బ్లాక్, హెల్త్ సెంటర్, ఉమెన్స్ హాస్టల్, లైబ్రరీ, స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ హాస్టల్, పరీక్షల విభాగం, వీసీ రెసిడెన్స్ ఇలా అనేక రకాలైన భవనాలు ఉన్నాయి.

న్యాక్ గుర్తింపు వల్ల ప్రయోజనాలు



న్యాక్ సందర్శనకు ముస్తాబైన పీయూలోని సెంట్రల్ లైబరీ ఆడిటోరియం

న్యాక్ గుర్తింపు ఉంటేనే కేంద్ర ప్రభుత్వం నిధులు, ప్రాజెక్టులు ఇస్తుంది. విదేశాల్లోని వర్సిటీలు ఎంఓయూ చేసుకునేం దుకు న్యాక్ గ్రేడ్‌నే చూస్తున్నాయి. యూజీసీ సైతం దీని ఆధారంగానే విద్యా సంస్థలకు వెసులుబాటు ఇస్తుంది. ఉన్నత విద్యా ప్రమా ణాలు, ప్రయోగాలు, పరి శోధనల ఆధారంగా విద్యా సంస్థల వర్గీకరణ. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అవసరమైన సాంకేతిక అంశాలు నేర్చుకునే అవకాశం. ఉన్నత విద్యార్థతలు కలిగిన అధ్యాపకులతో బోధన, రూసా, తదితర గ్రాంట్లు పొంద వచ్చు. ప్రాంగణ నియామకాలు చేపడుతారు.

నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం

మెరు గైన ర్యాంక్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. పాల మూరుకు న్యాక్ గ్రేడింగ్ గర్వకారణం కానున్నది. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు ఈ గ్రేడింగ్ అత్యంత ప్రధానం. ఐదేండ్ల పాటు దీని ద్వారా అనేక రకా లైన ఉపయోగాలు ఉంటాయి. ప్రస్తుతం ఉన్న బీ-గ్రేడ్ నుంచి ఏ ప్లస్ గ్రేడ్ కోసం సమిష్టి కృషిచేస్తున్నాం. బోధన, పరిశోధనలతో యూనివర్సిటీ మంచి గ్రేడ్ సాధిస్తామనే నమ్మకం ఉంది.

-శ్రీనివాస్,వీసీ, పాలమూరు యూనివర్సిటీ.

మంత్రివర్గంలో గిరిజనులకు స్థానం కల్పించాలి

- మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూ బ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 22 : మంత్రివర్గంలో లబాండీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఇవ్వాలని మాజీ మంత్రి డా.వి.శ్రీనివా స్‌గౌడ్ డిమాండ్ చేశారు. మహబూ బ్‌నగర్ జిల్లా కే ంద్రంలోని టీటీడీ కల్యాణ మండ పం వద్ద బుధవారం ధర్నా చౌక్‌లో గిరిజన విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చిన నిరాహార దీక్షలో మాజీ మంత్రి పాల్గొని బీఆర్ఎస్ తర ఫున మద్దతు ప్రక టి చేసి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరా ధ్య దై వమైన సంత్‌శ్రీ సేవాలాల్ మహరాజ్ జయం తి సెల వుసంగా ప్రక టి చేసి న్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీవిద్యార్థులకు పెండిం గ్‌లో ఉన్న స్కాల ర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, బాల బాతిల కళా శాల వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన తండాలను రెవెన్యూ గ్రామపం చాయ తీలుగా గుర్తించి ఒక్కొక్క పంచాయతీ అభివృద్ధికి రూ. 5కోట్ల చొప్పున ఇవ్వాలన్నారు. గిరిజన విద్యార్థి సంఘం న్యాయపరమైన డిమాండ్లకు తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కార్య క్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌నాయక్, ప్రతా ప్‌నాయక్, సంజీవ్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, కిషన్‌పవార్, శ్రీనివా స్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిజనుల దీక్షలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

తాడూరు, జనవరి 22 : చెట్టుకు ఉరేసు కొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగర్‌క ర్నూల్ జిల్లా తాడూరు మండలం చర్లఇ క్కిాలలో బుధవారం చోటు చేసుకున్నది. ఏఎస్సై స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. చర్ల ఇటిక్యాల గ్రామానిక చెందిన సాయి(22) ఈ నెల 20వ తేదీన గ్రామంలోని ఓ ప్రేమ వ్యవ హారానికి సంబం ధించి అమ్మాయి, అబ్బాయి వెళ్లిపోవ డానికి సహకరించావంటూ అమ్మాయి తర ఫూళ్లు మంగళవారం రాత్రి సాయిని మంద లిం చారు. దీంతో మనస్తా పానికి గురైన సాయి బుధవారం తెల్లవారు జామున ట్రాక్టర్‌పై పొలం దగ్గరకు వెళ్లి పొలంలో ఉన్న చెట్టుకు చీరతో ఉరేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తునక్నట్లు ఏఎస్సై వెల్లడించారు.

ఇండ్ల మధ్య భారీ మొసలి ప్రత్యక్షం

- బంధించి నదిలో వదిలిన సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులు

పెబ్బేరు, జనవరి 22 : పెబ్బేరు మండలం అయ్యవారిపల్లిలో బుధవారం ఇండ్ల మధ్యకు మొసలి రావడంతో గ్రామస్తులు బెంబేలెత్తి పోయారు. బీచుపల్లి అనే వ్యక్తి ఆవర ణలోని చెట్ల పొద ల్లో సంచరిస్తుండగా కుటుంబ సభ్యులు ఆందో ళనకు గుర య్యా రు. వెంటనే వనపర్తిలోని సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణసాగ రుకు సమా చారం ఇవ్వడంతో ఆయన తన బృందంతో వచ్చి మొస లిని బంధిం చారు. సమీపంలోని జూరాల కాల్వ నుంచి గ్రామంలోకి వచ్చి ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. 11 అడుగుల పొడవు, 230 కిలోల బరువు గల ఈ భారీ మొస లిని తాళ్లతో బంధించి తీసుకెళ్లి కృష్ణానదిలో వదిలి వేశారు.

మొసలిని బంధించిన సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులు